# TELUGU

---

***Maximum Marks: 80***

***Time Allowed: Three hours***

*(Candidates are allowed **additional 15 minutes** for **only** reading the paper.*

*They must **NOT** start writing during this time).*

---

*Answer **Questions 1, 2 and 3 in Section A** and **four** questions from **Section B** on **any three** out of the four prescribed textbooks.*

*The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

---

## SECTION A

## LANGUAGE - 40 MARKS

**Question 1** **[15]**

**Write a composition in approximately 400 words in Telugu on any *one* of the topics given below:**

**క్రింద ఇవ్వబడిన ఏదైనా ఒక అంశంపై తెలుగులో సుమారు 400 పదాలలో వ్యాసము వ్రాయండి.**

(i) "చినిగిన చొక్కా అయినా వేసుకో గాని మంచి మిత్రుని పొందడానికి ప్రయత్నించు." అన్నారొక మహానుభావుడు. నీకు నచ్చిన, నిన్ను ప్రేరేపించిన, నిన్నుగా ప్రేమించిన ఒక మంచి మిత్రుని గురించి వివరిస్తూ ఒక చక్కటి వ్యాసము వ్రాయుము.

(ii) 'నీవు చదివిన ఒక మంచి తెలుగు పుస్తకం - ప్రభావితం చేసిన అంశాలు' అను విషయమును గూర్చి ఒక వివరణాత్మక వ్యాసమును వ్రాయుము.

(iii) గడిచి పోయిన సమయం తిరిగి రాదు. ఎంత ప్రయత్నించినా దానిని మనం తిరిగి పొందలేము . కాబట్టి సమయం విలువను తెలిసికొని దానిని

ఎలా సద్వినియోగ పరచ దలంచు కొన్నావో తెలియ జేస్తూ ఒక వివరణాత్మక వ్యాసము వ్రాయుము.

(iv) వాతావరణ కాలుష్యానికి ప్రత్యక్షం గాను, పరోక్షం గాను మనమే కారణమవుతున్నాము. వాతావరణం లో జరుగుతున్న, జరిగిన మార్పులకు కారణాలను విశ్లేషింపుము. పరి ష్కారములను సూచింపుము.

(v) సమాజం అంటే ఏమిటో వివరింపుము. ప్రస్తుత సమాజంలో ఉన్న లోటుపాట్ల గురించి చర్చించి వాటిని నివారించడం లో ఒక పౌరునిగా నీ బాధ్యత ఏమిటన్న విషయాన్ని విశదీకరిస్తూ ఒక చక్కటి వ్యాసము వ్రాయుమ.

(vi) క్రింద ఇవ్వబడిన విషయములలో ఏదైనా ఒక దానిని ఎన్నుకొని మౌలికాంశములతో కూడిన కథ ను వ్రాయుము.

(a) మహిళా సాధికారత

(b) 'నాకే గనుక ఆ విషయం ముందే తెలిసి ఉంటే.'.....అను వాక్యం తో అంతమగు ఒక కథను వ్రాయుము.

**Question 2**

**Read the passage given below carefully and answer the questions that follow, using your own words in Telugu:**

**ఈ క్రింది వచనమును జాగ్రత్తగా చదివి దానిని అనుసరించి ఇచ్చిన ప్రశ్నలకు నీ సొంత మాటలలో సమాధానములు వ్రాయుము .**

"సంగం లక్ష్మీబాయి స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. జైలులో అప్పుడప్పుడు కవర్లు ఇచ్చి ఉత్తరాలు వ్రాసుకోమనేవారు. స్త్రీలకు పురుషుల కంటే హృదయం మార్దవం అధికం. ఎక్కువ కాలం తమ ఆత్మీయులకు దూరంగా ఉండటం స్త్రీలకు ఎంతో వేదనా భరితం. ఈ భావాల కారణంగా తమ వేదన, ప్రేమ అంతా ఉత్తరాల ద్వారా అవి రాసుకునేవారు. కానీ సంగం లక్ష్మీబాయికి తల్లి రెండు సంవత్సరాల వయస్సు లో మరణించింది. తొమ్మిదవ ఏట వివాహమై పదేళ్లు నిండే లోపుగా భర్త మరణించాడు. అందువల్ల నేను ఎవరికి రాయాలి ? నాకు ఎవరున్నారు ? అనే నిర్లిప్తత ఆమెలో ఉండేది.

లక్ష్మీబాయి ఘటకేశ్వరం లో పుట్టి పెరిగారు. అప్పటికి దేశమంతటా కాంగ్రెస్ ఉద్యమంలో ఆవేశంతో రగులుతున్నా, నైజాం రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ ఉద్యమం ప్రారంభం కాలేదు.

పల్లెటూరులో పుట్టి పెరిగి, ఏ మాత్రం విద్యాభ్యాసం లేకపోయిననూ, అన్ని విషయాలు తెలుసుకోవాలన్న తపన, ఆసక్తి లక్ష్మీ బాయికి మెండుగా ఉండేది. పది

సంవత్సరాలకే ఎన్నో విషయాలు తెలిసినాయి.

ఆమెలో మంచి మాటకారితనం, పెద్దరికం వచ్చింది. ఈమెలో కొత్త భావాలు పుట్టుటకు మరొక ముఖ కారణం ఆమె మేనమామ సంఘం సీతారామయ్య గారు మంచి విద్యావంతులు. అనేక సేవా సంస్థలతో, సంఘ సంస్కరణ సంఘాలతో సంబంధం కలవాడు. ఆయన ఇంటిలో ఎన్నో ఉత్తమ గ్రంథాలు ఉండేవి. లక్ష్మీ బాయి హైదరాబాద్ వెళ్ళినప్పుడల్లా మేనమామ ఇంట్లో ఉన్న పుస్తకాలన్నింటినీ చదివేది. అందువల్ల ఆమెకు జ్ఞానం అధికమవడమే కాకుండా, దేశ పరిస్థితులు అర్థమయ్యేవి. ఆమెకు బాగా చదువుకోవాలని , బాపూజీ స్వాతంత్ర సమరంలో నేను ఒక సమిధనై పోవాలి అనే కోరికలు ఉండేవి.

లక్ష్మీబాయి తండ్రి సత్యకాలం వాడు .పరమసాత్వికుడు. మార్పు అంటే భయపడే మనస్తత్వం కలవాడు. అందరిలా కూతురికి పెళ్లి చేశాను. అదృష్టం వక్రించింది . అతను పోయాడు . కష్టమో ,సుఖమో ఎట్లాగో జీవితాన్ని వెళ్లబుచ్చుకోవాలి- కానీ -చదువులనీ, సంధ్యలనీ వంశములో లేని పద్ధతులు ప్రారంభించి ఒకరి చేత వేలెత్తి చూపించుకోవటమెందుకు? అనే స్వభావం కలవాడు. ఇంతవరకు వితంతువులైనా ఆడవాళ్లకు చదువుకుంటేనే జీవితం గడిచిందా? ఇది ఆయన ఘాటుప్రశ్న.

లక్ష్మీబాయి వాళ్ల ఊరి లోనే నాలుగో తరగతి దాకా చదువుకున్నది. ఈమెకు డబ్బు లేదు. డబ్బు లేకపోవడం వల్లనే ఒకసారి విద్యాభ్యాసానికి అంతరాయం కలిగింది. గుంటూరులో ఉన్నం లక్ష్మీ నారాయణ దంపతులు నడుపుతున్న 'శారదా నికేతన్' లో ఉచిత విద్యాభ్యాసానికి అవకాశం లభించింది. సంగం సీతారామయ్య మేనకోడలు కాబట్టి కొంత డబ్బు కట్టవలసి రాగా డబ్బు కట్టలేని స్థితిలో ఉన్న లక్ష్మీబాయి ఆ అవకాశాన్ని వదులుకుంది.మరల రెండవ సారి పేరు మార్చుకుని ప్రయత్నం చేయగా ఏమి డబ్బు కట్టకుండానే శారదా నికేతన్ లో చేరే అవకాశ వచ్చి తండ్రి తెలిస్తే పంపడు. మేనమామ కొడుకుని రప్పించుకొని హైదరాబాద తున్నాను అని అబద్ధం చెప్పి గుంటూరు వెళ్లి విద్యాభ్యాసం కోసం లక్ష్మీ బాయి శారదానికేతన్ లో చేరింది.

జీవితంలో పురోగమించాలనుకుంటే బంధాలు-మమతలు మర్చిపోవాలని నిశ్చయించుకుంది.

ఈమె తల్లి పెట్టిన పేరు 'సత్యవతి'
అయినా అత్తవారి పెట్టిన లక్ష్మీబాయి పేరుతో ప్రచారం లోకి వచ్చింది.

జైల్లో ఉన్నప్పుడు లక్ష్మీబాయి తన గత జీవితాన్ని తలుచుకుంటూ "నాకు ఎవరున్నారు? నేను ఎవరికి కావాలి? ఎవరికి ఉత్తరాలు రాయాలి"? అనుకునేది. లక్ష్మీబాయికి ఉత్తరాలురావు. కానీ ఒకసారి కన్నమ్మ ఈమెకు కూడా ఉత్తరం తెచ్చి ఇచ్చింది. తనకు ఉత్తరం రావటం ఆశ్చర్యపరిచింది.. ఆశ్చర్యంతో పాటు కన్నవాళ్లకు దూరమయ్యాననే వేదన తగ్గనారంభించింది.

ఆ ఉత్తరం సంఘం సీతారామయ్య గారి కుమార్తె విమల క్షేమ సమాచారాలు తెలియజేస్తూ, ఏమైన అవసరం ఉంటే పంపుతాము ,కనుక ఉత్తరం రాయమన్నది. ఆ ఉత్తరం లక్ష్మీబాయికి ఎంతో ఊరట కలిగించింది. ఒకసారి ఉన్నవ లక్ష్మీబాయమ్మ గారు హైదరాబాద్ వెళ్లి తండ్రిని కలుసుకొని వచ్చాక లక్ష్మీబాయి మనసు మరింత తేలిక అయ్యింది. లక్ష్మీబాయితండ్రికి ఆమె జైలుకివెళ్లడం నచ్చలేదు. దేశ పరిస్థితులు తెలుసుకోదగిన విద్య ఆయనకు లేకపోయినా, విశ్రాంతి సమయంలో ఆరుబయట మంచం వేసుకుని భారత , భాగవత,రామాయణాది కావ్యాలలోని పద్యాలు గొంతెత్తి పాడుతూ ఉంటే ఆయనకు చదువు రాదు అనుకోవటానికి ఆమెకు మనసొప్పేదికాదు .అందుచేత ఆయన'చదువుకోని జ్ఞాని ' అని లక్ష్మీబాయి అనుకునేది. లక్ష్మీబాయి జైలు నుంచి విడుదల అయిన తరువాత హైదరాబాదు స్టేషన్ లో ఆమెకు లభించిన స్వాగత గౌరవాలు చూసి నీటి చెలమల్లాంటి కళ్ళతో ఆమెను అక్కున చేర్చుకున్నాడు. ఆమెను చూసి తండ్రికి ఆనందం కలిగింది."

ప్రశ్నలు :

(i) లక్ష్మీబాయి లో నిర్లిప్తత ఎందుకు ఏర్పడింది ? **[3]**

(ii) ఆమె తండ్రి స్వభావం ఎటువంటిది? **[3]**

(iii) లక్ష్మీబాయికి ఎటువంటి కోరికలు ఉండేవి? **[3]**

(iv)

(a) లక్ష్మీబాయి తన తండ్రిని ఏమని భావించింది ? **[1]**

(1) అహంకారి

(2) అమాయకుడు

(3) చదువుకోని జ్ఞాని

(4) చదువుకున్న మూర్ఖుడు

(b) జీవితంలో పురోగమించాలంటే వేటిని వదులుకోవాలని లక్ష్మీబాయి నిశ్చయించుకున్నది? **[1]**

(1) బంధాలు మమతలు

(2) బంధువులు-బంధుత్వాలు

(3) సంతానం-బాధ్యతలు

(4) సుఖ సంతోషాలు

(c) స్త్రీలకి పురుషులకంటే ఏది అధికంగా ఉంటుంది? **[1]**

(1) అహంకారం

(2) సహనం

(3) హృదయ మార్దవం

(4) ఓర్పు

(v)

(a) లక్ష్మీబాయికి ఊరట కలిగించిన విషయం ఏమిటి? **[1]**

(1) విమల తండ్రికి నచ్చచెప్పడం

(2) విమల సమాచారం ఇవ్వటం

(3) విమల జైలుకు వచ్చి వెళ్లటం

(4) విమల ఉత్తరం రాయడం

(b) పది సంవత్సరాల వయసులోనే లక్ష్మీబాయి లో వచ్చిన మార్పు ఏమిటి? **[1]**

(1) పెంకితనం

(2) పెద్దరికం

(3) మొండితనము

(4) చిలిపితనం

(c) లక్ష్మీబాయి మేనమామ ఎవరు? [1]

(1) అనంతరామయ్య

(2) సుందరరామయ్య

(3) వెంకట్రామయ్య

(4) సీతారామయ్య

**Question 3**

**(A) Correct the following sentences and rewrite as per the instructions given:**

**క్రింద ఇవ్వబడిన వాక్యాలను నిర్దేశించిన విధంగా వ్రాయండి :**

(i) క్రింది గద్యం లోని తప్పును సవరించి వ్రాయండి . [1]

ఆ మాట విని మేము ఎంతో ఆశ్చర్య పోయాను.

(ii) క్రింది ఖాళీని సరియైన శబ్దంతో పూరించండి . [1]

మల్లెపూల ___________ అక్కడ గుబాళిస్తోంది.

(iii) క్రింద ఇవ్వబడిన వాటిలో సరియైన వాక్యాన్ని గుర్తించి వ్రాయండి. [1]

(a) సీత వేసుకొన్న రెండు జడలు ఎంతో అందంగా ఉంది.

(b) సీత వేసుకొన్న రెండు జడ ఎంతో అందంగా ఉన్నాయి.

(c) సీత కట్టుకొన్న రెండు జడలు ఎంతో అందంగా ఉంది.

(d) సీత వేసుకొన్న రెండు జడలు ఎంతో అందంగా ఉన్నాయి.

(iv) క్రింద ఇవ్వబడిన వాటిలో తప్పుగా ఇవ్వబడిన వాక్యాన్ని గుర్తించి వ్రాయండి. [1]

(a) చెవిటి వాని ముందు శంఖ మూదినట్లు

(b) పేదవాని కోపం తనకే చేటు

(c) మనసుంటే మార్గముంటుంది

(d) తీగ లాగితే డొంకంతా కదిలినట్లు

(v) క్రింద ఇవ్వబడిన వాక్యాలలో గీత గీయబడిన శబ్దానికి బదులుగా సరియైన శబ్దాన్ని ఎంచుకోండి. **[1]**

పిల్లికి చెలగాటం జింకకు ప్రాణ సంకటం

(a) కప్ప

(b) పాము

(c) ఎలుక

(d) కుక్క

**(B) Use the idioms in the sentence as per the instructions given :**

నిర్దేశించిన విధంగా క్రింద ఇవ్వబడిన జాతీయాలను వాక్యములలో ప్రయోగించండి.

(i) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యం వ్రాయండి. **[1]**

తలకు మించిన పని

(ii) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యం వ్రాయండి. **[1]**

కళ్ళకు కట్టినట్లుగా

(iii) క్రింద ఇవ్వబడిన వాక్యం లోని ఖాళీని పూర్తి చేయడానికి సరిపోయే జాతీయాన్ని ఎన్నుకోండి. **[1]**

రాము తనకిచ్చిన పనిని గడువు లోపల పూర్తి చేయడానికి __________.

(a) సతమతమవుతున్నాడు

(b) బాధ పడుతున్నాడు

(c) కష్ట పడుతున్నాడు

(d) ఇష్టపడుతున్నాడు

(iv) క్రింద ఇవ్వబడిన వాక్యానికి సరిపోయే ఒక జాతీయాన్ని ఎంచుకోండి. **[1]**

విమల ఎంతో కాలం
తర్వాత కనిపించిన తన తల్లిదండ్రులను చూసి ఎంతో ఆనందపడింది.

(a) చింతించింది

(b) దుఃఖించింది

(c) ఉప్పొంగి పోయింది

(d) విచారించింది

(v) క్రింద ఇవ్వబడిన జాతీయానికి సరియైన అర్థాన్ని గుర్తించండి. **[1]**

రెక్కలు ముక్కలు చేసుకోవడం అంటే ________

(a) చాలా సుఖపడడం

(b) చాలా కష్టపడడం

(c) చాలా ఆలోచించడం

(d) చాలా నిద్రపోవడం

## SECTION B

## LITERATURE - 40 MARKS

*Answer **four** questions from this section on **any three** out of the four prescribed textbooks.*

**నీవు చదివిన ఏదేని మూడు పుస్తకాలలో కనీసము ఒక్కొక్క పుస్తకం నుండి ఒక్కో ప్రశ్నను తప్పనిసరిగా గ్రహించి మొత్తం నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

### గద్యమందారం (GADYA MANDAARAM )

**Question 4**

"నన్నెందుకనవసరంగా చంపుతారు? నేను జ్యోతిష్కుడిని. మీరిక్కడ కొస్తారనీ, ఆకలితో ఉంటారనీ ముందే తెలుసుకొని మీకు సరిపడిన అరిసెలను తెచ్చి మీకోసం ఎదురు చూస్తున్నాను. కావాలంటే చెట్టు కొమ్మకున్న మూట విప్పి చూడండి."

(i) పై విధంగా అన్న జ్యోతిష్కుడి పేరు ఏమిటి? అతడు ఎక్కడ నివసించేవాడు ? అతను ఎవరితో ఈ మాటలు అంటున్నాడు? **[1]**

(ii) దివాణంలోని ఉద్యోగులందరూ ఎవరిపై అసూయపడ్డారు? దానికి గల కారణములను తెలుపుము. **[2]**

(iii) భట్టి విక్రమార్కులు పురుషుని భాగ్యం స్త్రీ మూలంగానే జరుగుతుందని ఎలా ధృవపరచుకొన్నారు? **[2]**

(iv) మంగల మంత్రి కథను ఎవరు ఎవరికి ఏమని వివరించారో తెలుపుము. **[5]**

**Question 5** **[10]**

ఆచార్య వీరభద్రరావు గురించి వివరిస్తూ, బ్రౌన్ దొర, వేమన రచన లను ఏ విధంగా ఆవిష్కరించాడో తెలుపుతూ. ఆయన లండను నుంచి చేసిన సాహిత్య పునరుద్ధరణ సేవను వివరింపుము.

**Question 6** **[10]**

"పిపీలికం' అంటే ఏమిటి? అది దేనికి ప్రతిరూపం? అది నిగమశర్మ ద్వారా ఏ రకమైన సహాయాన్ని ఏ విధంగా పొందినదో వివరింపుము. రచయిత గురించి తెలుపుము. ఆయన ఈ కథ ద్వారా తెలిపినదేమిటి?

## పద్య మందారం (PADYA MANDAARAMU)

**Question 7**

" కారణము లేని కలహంబు గరుణ లేమి
పరవధూ పరధన వాంఛ బంధు సాధు
జనములం దసహిష్టత్వ మనంగ జగతిం
ప్రకృతి సిద్ధంబులివి దుష్టనికరమునకు."

(i) పై పద్యము ఎవరు రచించిన ఏ గ్రంథములోనిది? పై పద్యాన్ని సంస్కృతంలో వ్రాసిన రెవరు? **[1]**

(ii) చెడు స్వభావం కల వారికి సహజంగా ఉండు గుణములు ఏవి? **[2]**

(iii) అవివేకులు ఉత్తమస్థానం నుండి నీచస్థానానికి దిగజారడాన్ని కవి ఎలా వర్ణించాడు? **[2]**

(iv) మహాత్ముల మైత్రి ఏ విధంగా ఎప్పటికీ నిలిచి ఉంటుంది? **[5]**

**Question 8** **[10]**

"ద్రౌపది నివేదన" అను పాఠ్యభాగమును రచించిన కవి ఎవరు? అతని రచనలేవి? వాటిని ఎవరెవరికి అంకితమిచ్చాడు ? ద్రౌపది ఎవరికి ఏ సందర్భంలో ఏమని నివేదించుకొన్నది? వివరింపుము .

**Question 9** **[10]**

భక్త మహాకవియైన పోతన కవితా పాండిత్యాన్ని గురించి ప్రశంసిస్తూ ఎవరు ఏ విధంగా పలికారో వివరింపుము.

## వారసత్వం (VARASATHVAM)

**Question 10**

"చూడు శాస్త్రీ! ఈ షాపు నీ పేరునే పెడదాం. నీ రెండు వేలూ నీ పెట్టుబడి. అది పెట్టి నా ద్వారా నువ్వు ఖద్దరు తెప్పించు. అమ్మకం, కమీషన్ నా వంతూ, లాభాలు నీ వంతు." శాస్త్రి సరేనన్నాడు."

(i) పై మాటలు ఎవరు ఎవరితో ఏ సందర్భంలో అన్నారు? **[1]**

(ii) శాస్త్రి బాల్యము ఎటువంటిది? **[2]**

(iii) రామదాసు చేసిన వ్యాపారాలు ఏవి? క్లుప్తముగా వ్రాయుము . **[2]**

(iv) శాస్త్రి తన జీవితాన్ని ఎట్లు మార్చుకొన్నాడో తెలియజేయుము. **[5]**

**Question 11** **[10]**

"సుదర్శనం' పాత్రను పై నవల ఆధారంగా చిత్రీకరింపుము.

**Question 12** **[10]**

వారసత్వం నవలలో "భాను" పాత్రను విశ్లేషించుము.

## ధర్మ విజయము (DHARMA VIJAYAMU)

**Question 13**

"మామా! నీ యట్టి సూక్ష్మ బుద్ధి కింత మాత్రము తోచక పోవుట ఆశ్చర్యముగా నున్నది. కామ క్రోధాదుల కతీతులమని చెప్పికొనుచు తిరుగు నీ మునులందఱకు మా యెడల నెందుకో ద్వేషము. పాండవుల యెడ పక్షపాతము."

(i) పై మాటలు అంటున్న వారు ఎవరు? మామ పేరు ఏమి? **[1]**

(ii) పై మాటలు ఎవరు ఎవరితో ఏ సందర్భంలో అంటున్నారు? వివరింపుము. **[2]**

(iii) ద్వైత వనానికి ఎవరు ఏ ఉద్దేశము తో వెళ్లాలనుకొన్నారు? **[2]**

(iv) "కాగల కార్యమును గంధర్వులు తీర్చిరి " అని ఎవరు ఎవరితో అన్నారు? ఆ కార్యమేది ? **[5]**

**Question 14** **[10]**

భానుమతి భర్త ఎవరు? ఆమె తన భర్తను రక్షించు కొనుటకు ద్రౌపదిని ఆశ్రయించిన విధమును తెలుపుము.

**Question 15** **[10]**

పై నాటకమాధారంగా శకుని పాత్రను చిత్రీకరింపుము.